# సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

## కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

దౌల్తాబాద్, నవంబర్14: మండలంలోని అంతారం, బిచ్చల్, చంద్రకల్, కుప్పగిరి, సలింపూర్, సుర్రైపల్లి, చెల్లాపూర్, ఈర్లపల్లి గ్రామాల్లో మంగళవారం కొడంగల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని, మరో ఐదేళ్లు బీఆర్‌ఎస్ పాలన కొనసాగితే బంగారు తెలంగాణ కల సాకారమవుతుందన్నారు. గతంలో కొడంగల్ ప్రజలు రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే ఎటువంటి అభివృద్ధిని చేయలేదన్నారు. 2018లో తాను గెలిచిన అనంతరం నియోజకవర్గంలో ఉన్న మండ లాల అభివృద్ధి కోసం రూ.1000 కోట్లకుపైగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. నారాయణపేట, వికారాబాద్ జిల్లాలోనే ఎనిమిది మండలాలకు ఆర్అండ్‌బీ , పం చాయతీ రోడ్లు అత్యధికంగా మంజూరు చేశామన్నారు. అలాగే రైతురుణమాఫీ, పింఛన్లు, కేసీఆర్ కిట్, గొర్రెల పంపిణీ పథకం, మత్స్యకారులకు చేపల పంపిణీ తదితర అనేక సం క్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కోట్ల మహిపాల్, ఎంపీపీ విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మం డల అధ్యక్షుడు ప్రమోద్‌రావు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీములు, బీఆర్‌ఎస్ మండల నాయకులు నరోత్తంరెడ్డి, మడిగే శ్రీనివాస్, మంజూలాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిపై సిం దూరం వెంకటేశ్ రచించిన పాట సీడీని ఆయన ఆవిష్కరించారు.

# కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు

## పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

పూడూరు, నవంబర్ 14 : మండల పరిధిలోని అంగడిచిటంపల్లి, పోతిరెడ్డిపల్లి, చంగ ముల్, మేడిపల్లికలాన్, మేడికొండ, కంకల్, పుడుగుర్తి గ్రామాల్లో మంగళవారం ఎమ్మె ల్యే మహేశ్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలం గాణలో గతంలో కాంగ్రెస్ పార్టీ చేయని విధంగా, సీఎం కేసీఆర్ పలు సంక్షేమ పథకాలను అమలు చేశారని వివరించారు. జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ప్రస్తుతం ఇచ్చే పింఛన్ల కంటే అధి కంగా ఇస్తారని వివరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మాటలు నమ్మొద్దన్నారు. ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పరిగి డివిజన్ ఎన్నికల ఇన్‌చార్జి, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ మాజీ చైర్మన్ నాగేందర్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసీ మేఘమాల, పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారొద్దీన్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు అనంత్‌రెడ్డి, రైతు బంధు సమితి కన్వీనర్ రాజేందర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



కేజీబీవీ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కులకచర్ల, నవంబర్ 14: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మంగళవారం స్వయం పరి పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాల ఎస్‌వో దేవి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులన్నారు. బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కామునిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ...**

మండల పరిధిలోని కామునిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని మంగళ వారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులకు బోధిం చారు. ఈ కార్యక్రమానికి హాజరైన అంగన్‌వాడీ సూపర్ వైజర్ యాదమ్మ మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు క్రీడలు, విద్యార్థులకు ఆసక్తి కలిగించే కార్యక్రమాలు నిర్వహిం చేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలోనూ చిన్నారులను ఆకర్షించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో తల్లిదండ్రులు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అంగన్‌వాడీ టీచర్ పండరీబాయి, చిన్నారుల తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



బొంరాస్‌పేట, నవంబర్ 14 : జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సంద ర్భంగా బాలల దినోత్సవాన్ని మంగళవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఘనంగా నిర్వహిం చారు. నెహ్రూ చిత్ర పటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం విద్యార్థులు కేక్‌కట్ చేసి సంబురాలు చేసుకున్నారు.
**దోమ:** మండల పరిధిలోని శివారెడ్డిపల్లి, దిర్సంపల్లి, దాదా పూర్, అయినా పూర్, బొంపల్లి తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో బాలల దినో త్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దోమ మండలంలోని శివారెడ్డిపల్లి పాఠశాలలో ...

## ఆశీర్వదించండి..అండగా ఉంటాం



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న
ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సతీమణి ప్రతీమారెడ్డి

గండీడ్, నవంబర్ 14: మరోసారి ఆశీర్వదించండి ..నియోజకవర్గం అభి వృద్ధికి అండగా నిలుస్తామని పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సతీమణి ప్రతీమా రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పగిడ్యాల్, బల్సుర్‌గొండ, సల్కర్‌పేట్, గండీడ్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం పని చేసే ప్రభుత్వానికే పట్టం కట్టాలన్నారు. రాష్ట్రంలో మరోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాబోతుందని పరిగిలో మరోసారి గులాబీ జెండా ఎగురడం ఖాయమన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ మాధవి, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు అన్నా సారపు రాణి, వనజ, చంద్రకళ, బీఆర్‌ఎస్ నాయకులురాలు లక్ష్మి ఆయా గ్రామాల బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొంరాస్‌పేటలో భద్రతా దళాల కవాతు



బొంరాస్‌పేట, నవంబర్ 14 : బొంరాస్‌పేట, దుద్యాల మండల కేంద్రా లతో పాటు తుంకిమెట్ల గ్రామంలో మంగళవారం భద్రతా దళాలు, పోలీ సులు కవాతు నిర్వహించారు. ఈ నెల 30వ తేదీన జరిగే శాసనసభ సాధా రణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి, ప్రజలు స్వేచ్ఛ గా ఓటు హక్కు వినియోగించుకునేందుకు నమ్మకం కలిగించడానికి భద్రతా దళాలు వీధుల్లో కవాతు ప్రదర్శన నిర్వహించారు. పరిగి డీఎస్పీ కరుణా సాగర్‌రెడ్డి, కొడంగల్ సీఐ రాములు, బొంరాస్‌పేట ఇన్‌చార్జ్ సీఐ చంద్రశే ఖర్‌రెడ్డి, ఎస్సై శంకర్‌తో పాటు సశస్త్ర సీమాబల్, సీఏపీఎఫ్, టీఎస్ఎస్‌పీ, స్థానిక పోలీసులు ఈ కవాతు ప్రదర్శనలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎన్నికల్లో తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి, ఎన్నికలు ప్రశాం త వాతా వరణంలో నిర్వహించడంలో ప్రజలకు నమ్మకం కలిగించడానికి కవాతు నిర్వహించినట్లు తెలిపారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు



వడిచెర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల దృశ్యం

బొంరాస్‌పేట, నవంబర్ 14 : నేరాల నియంత్రణకు మండలంలో 17 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎస్సై శంకర్ తెలిపారు. బొంరాస్‌పేట, తుంకి మెట్ల, రేగడిమైలారం, ఎనికేపల్లి, వడిచెర్ల, మహంతిపూర్ గ్రామాల్లో వీటిని ఏర్పాటు చేశామని తెలిపారు. నేరాలు జరిగినప్పుడు నేరస్తులను పట్టుకోవ డానికి, గ్రామాల్లో దొంగతనాలు జరిగినప్పుడు త్వరగా దొంగలను పట్టుకో వడానికి, అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తుల కదలికలను పసిగట్టడా నికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయని ఆయన అన్నారు. ప్రజలు కూడా నేరాల నియంత్రణకు, శాంతిభద్రతలను కాపాడటానికి పోలీసులకు సహకరించాలని కోరారు.